

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు'

తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | మంగళవారం 10 నవంబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 48 | పేజీలు : 04, వెల రూ.2

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు



- గుంటూరు జైల్లో లేళ్ల అప్పిరెడ్డిని ములాఖత్‌లో పరామర్శించిన అంబటి రాంబాబు
- కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి ఆరోపణ
- చిన్న ఘటనను అడ్డం పెట్టుకుని కుట్రపూరితంగా జైలుకు పంపారని మండిపాటు

కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... ఇందులో భాగంగానే వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

- రాజాం, గన్నవరం, తిరువూరుల్లో అగ్నిప్రమాదాలు
- రూ.500 నోట్లు కూడా రద్దు చేయాలి..! రూ.100, రూ.200 నోట్లు మాత్రమే ఉండాలి..!
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపిన సీఎం
- తమ సుపరిపాలన, అభివృద్ధి పనులకే ఈ విజయం నిదర్శనమని వెల్లడి
- గొడ్డలి పార్టీ హింసా రాజకీయాలను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని విమర్శ
- ఎన్నికలను అడ్డుకునేందుకు విపక్షం చేసిన కుట్రలను సుప్రీంకోర్టు తిప్పికొట్టిందన్న సీఎం
- తుపానుల సమయంలోనూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చామన్న చంద్రబాబు
- మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు.

మేం ప్రజలను నమ్ముకున్నాం.. వాళ్లు నేరాలను నమ్ముకున్నారు

రాష్ట్రంలో జరిగిన వేర్వేరు అగ్నిప్రమాదాలపై సీఎం ఆరా



స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయం తమ సుపరిపాలనకు, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తూ, భరోసా ఇస్తున్న తమ ప్రభుత్వానికే ప్రజలు మద్దతుగా నిలిచారని, మిగతా 2లో

స్థానిక ఎన్నికల్లో బీజేపీ స్ట్రైక్ రేటు 75 శాతం



- 'స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 75 శాతానికి పైగా స్ట్రైక్ రేటు నమోదు చేసింది.
- పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు ఇదే నిదర్శనం' అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.

'స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 75 శాతానికి పైగా స్ట్రైక్ రేటు నమోదు చేసింది. పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు ఇదే నిదర్శనం' అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్.. జనవరిలో ప్రకటనకు ఈసీ కసరత్తు!

- యూపీ, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్‌లలో జరగనున్న ఎన్నికలు
- షెడ్యూల్ ప్రకటనకు ముందు రాష్ట్రాల్లో పర్యటించనున్న ఈసీ పూర్తిస్థాయి బెంచ్
- యూపీలో పలు దశల్లో, మిగతా రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్ అంచనా



దేశంలో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తూ, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కసరత్తును ముమ్మరం చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను రానున్న జనవరిలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ప్రకటనకు ముందు, ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఈసీ పూర్తిస్థాయి బెంచ్ పర్యటించనుంది.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లతో మిగతా 2లో

తుపాకీ నక్సలిజం పోయింది.. 'దిమాగీ నక్సల్స్' తయారయ్యారు

- దేశంలో సాయుధ నక్సలిజం అంతమైందన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- సంస్థల్లో తిష్ఠవేసిన 'దిమాగీ నక్సల్స్'తో ఇప్పటికీ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- గత 12 ఏళ్లలో దేశంలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి
- నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు, మొబైల్ టవర్లు, ఏకలవ్య పాఠశాలల నిర్మాణం



దేశంలో సాయుధ నక్సలిజం (మావోయిజం) పూర్తిగా అంతమైనప్పటికీ, 'దిమాగీ నక్సల్స్' (మేధో నక్సలైట్లు) నుంచి ముప్పు ఇంకా పొంచి ఉందని, దేశ భద్రత కోసం వారిని ఓడించాల్సిన అవసరం ఉందని మిగతా 2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం



- కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన
- కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం
- కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ

కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మిగతా 2లో

- ప్రజలు తనకు అడిగినదానికంటే ఎక్కువ ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- ప్రాజెక్టులన్నీ ఖాళీ అయ్యాయి.. సాగుకే కాదు.. తాగడానికీ నీళ్లు లేవు
- కరువు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదముంది
- సంక్రాంతి తర్వాత ప్రజా బలం కార్యక్రమంతో ప్రతీ గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తా..
- పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నా పాలమూరులో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు
- పదేళ్ల పాలనలో లక్ష కోట్లు లూటీ చేశారు...
- పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు నన్ను చూసి కేటీఆర్ గడ్డం పెంచుతుండు
- ఆ కుటుంబాన్ని తెలంగాణ నుంచి బహిష్కరించాలి
- హకీంపేట రైతులతో సీఎం ముఖాముఖి
- "దీపావళి పండుగ ఉన్నా.. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాలని ఇక్కడికి వచ్చిన ఆడపడుచులందరికీ ధన్యవాదాలు

చింపిరి గడ్డం వేసుకుని కేటీఆర్ ఊరూరా తిరుగుతున్నారు

కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం



హైదరాబాద్: ప్రజలు తనకు అడిగినదానికంటే ఎక్కువ ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు."దీపావళి పండుగ ఉన్నా.. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాలని ఇక్కడికి వచ్చిన ఆడపడుచులందరికీ ధన్యవాదాలు. మీరే నా కుటుంబం.. నా ఆత్మబంధువులు. మా ఆడపడుచుల ఆశీర్వాదంతోనే ఇంత ఉన్నత స్థానానికి ఎదిగా. అడిగినదానికంటే ఎక్కువ మీరు నాకు అందించారు. ఇక జీవితంలో నేను ఆశించేది ఏమీ లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళతానని మాట ఇస్తున్నా. 70 లక్షల మంది ఆడబిడ్డలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు. మిగతా 2లో

స్థానిక ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు



- స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఆత్మకూరు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్నికూటమికి అందించారని వ్యాఖ్యానించారు.
- రెండున్నరేళ్లలో గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమం, అభివృద్ధి పనులు తమ హయాంలో జరిగాయని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్ని కూటమికి అందించారని వ్యాఖ్యానించారు. సోమవారం మిగతా 2లో

నగరమైనా, పట్టణమైనా, పల్లెలైనా ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి జై కొడుతున్నారు

సుపరిపాలన ఫలాలు.. ఈ ఫలితాలు: లోకేశ్

- రాష్ట్రవ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వ సుపరిపాలన ఫలాలని టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేశ్ అన్నారు.
- ఈ విజయం కూటమి పార్టీల మధ్య సమన్వయం, సమష్టి కృషికి నిదర్శనమని చెప్పారు.



రాష్ట్రవ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వ సుపరిపాలన ఫలాలని టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేశ్ అన్నారు. ఈ విజయం కూటమి పార్టీల మధ్య సమన్వయం, సమష్టి కృషికి నిదర్శనమని చెప్పారు. మిగతా 2లో

కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక, నిరంకుశ వైఖరికి ఈ అరెస్ట్ నిదర్శనం



పట్నం అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం:కేటీఆర్

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. మిగతా 2లో

అధికార బలంతో ఎన్నికలు గెలవొచ్చు.. ప్రజల విశ్వాసాన్ని కాదు!

ఈ దుర్మార్గాలను ప్రజలు చూస్తూ ఊరుకోరు

- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలపై వైఎస్ జగన్ విమర్శలు
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు ఖూనీ చేశారని ఆగ్రహం
- అధికారులపై ఒత్తిడి తెచ్చి పలు జిల్లాల్లో ఫలితాలను తారుమారు చేశారని మండిపాటు
- చంద్రబాబు గెలిచినా.. నైతికంగా ఓడిపోయారని వ్యాఖ్య



స్థానిక సంస్థల ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, తాజాగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ లోనూ అదే విధంగా మిగతా 2లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్.. జనవరిలో ప్రకటనకు ఈసీ కసరత్తు!

కూడిన ఈ పూర్తిస్థాయి బెంచ్, నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్‌లో తమ పర్యటనలను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ పర్యటనల సందర్భంగా రాష్ట్రాల క్షేత్రస్థాయి పరిస్థితులను, ఎన్నికల సన్నద్ధతను సమీక్షిస్తారు. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో ఈసీ ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలను స్వీకరిస్తుంది.ఇప్పటికే డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ (డీఈసీ) స్థాయి బృందాలు పలు రాష్ట్రాల్లో పర్యటించి సన్నాహక పనులను సమీక్షించాయి. పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఈ బృందాల పర్యటనలు పూర్తయ్యాయి. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఒక దఫా పర్యటన ముగియగా, మరో రెండు పర్యటనలు జరగాల్సి ఉంది. గోవాలో డీఈసీ బృందం ఇంకా పర్యటించలేదు. నవంబర్ నెలాఖరు నాటికి ఈ బృందాలు తమ నివేదికలను ఎన్నికల సంఘానికి సమర్పించనున్నాయి.పోలింగ్‌ను ఎన్ని దశల్లో నిర్వహించాలనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని తెలుస్తోంది. అయితే, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్ వంటి చిన్న రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. జనాభా పరంగా, భౌగోళికంగా పెద్దదైన ఉత్తరప్రదేశ్‌లో మాత్రం బహుళ దశల్లో ఎన్నికలు నిర్వహించే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రాల్లో పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, అధికారుల అభిప్రాయాలను సమగ్రంగా విశ్లేషించిన తర్వాత, షెడ్యూల్ పై ఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది.

తుపాకీ నక్సలిజం పోయింది.. 'దిమాగీ నక్సల్స్' తయారయ్యారు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో భద్రతా దళాలను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, గత 12 ఏళ్ల కాలంలో భారత్ నక్సలిజం, వేర్పాటువాదంపైనే కాకుండా పేదరికంపై కూడా చారిత్రక విజయం సాధించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ బ్యాంకు తాజా నివేదికను ప్రధాని ప్రస్తావించారు. గత కొన్నేళ్లలో భారత్‌లో దాదాపు 50 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని, దశాబ్దాల తరబడి ఇచ్చిన 'గరీబీ హటావో' నినాదాలతో సాధ్యం కాని పనిని తమ ప్రభుత్వం చేసి చూపించిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఆయన 'రంగోలి'తో పోల్చారు. రంగోలిలో చిన్న చిన్న ముగ్గులు కలిసి చివరకు ఒక అందమైన చిత్రాన్ని ఆవిష్కరించినట్లుగానే, అనేక పథకాలు కలిసి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు. జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది మందిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం, పీఎం ఆవాస్ యోజనతో పక్కా ఇళ్లు, హామీ లేని ముద్రా రుణాలు, స్వనిధి పథకం, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం, ఉచిత రేషన్, స్వచ్ఛ భారత్, హర్ ఘర్ జల్ వంటి పథకాలు పేదల కనీస అవసరాలను తీర్చి వారిని ఆర్థికంగా నిలబెట్టాయని తెలిపారు.పేదరికంపై పోరాటానికి, నక్సలిజంపై చేపట్టిన చర్యలకు అవినాభావ సంబంధం ఉందని మోదీ అన్నారు. గతంలో నక్సల్స్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకోవడమే తీవ్రవాదుల ప్రధాన ఎజెండాగా ఉండేదని చెప్పారు. పాఠశాలలు తెరవకుండా అడ్డుకోవడం, వాటిని తగులబెట్టడం, ఆసుపత్రులు, వైద్యులు రాకుండా చేయడం, పోలియో వ్యాక్సినేషన్‌ను నిలిపివేయడం, మొబైల్ టవర్లు పెట్టనీయకపోవడం, రైల్వే ట్రాక్‌లను పేల్చివేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. ఫలితంగా లక్షలాది మంది పేదలు, యువత తీవ్ర పేదరికంలో ఉండిపోయి, అభివృద్ధి అవకాశాలకు దూరమయ్యారని పేర్కొన్నారు.నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో కేవలం భద్రతా చర్యలే కాకుండా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని మోదీ వివరించారు. భద్రతా దళాల పర్యవేక్షణలో 15,000 కిలోమీటర్లకు పైగా రోడ్లు నిర్మించామని, 9,000కు పైగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. గిరిజన ప్రాంతాల పిల్లల కోసం సుమారు 200 ఏకలవ్య మోడల్ పాఠశాలలు, 50 ఐటీఐలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు నెలకొల్పినట్లు వెల్లడించారు. పీఎం-జన్‌మన్ పథకం ద్వారా మారుమూల గిరిజన గ్రామాలకు తొలిసారిగా తాగునీరు, విద్యుత్, రోడ్డు కనెక్టివిటీ కల్పించామన్నారు. లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కల్పించడంతో హింసాత్మక ఘటనలు ఆగిపోయాయని, బస్తర్ యువత ఇప్పుడు తుపాకులు వదిలి క్రీడలు, ఒలింపిక్స్‌లో పాల్గొనే స్థాయికి ఎదిగారని ప్రశంసించారు.అయితే, ఈ ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని ప్రధాని హెచ్చరించారు. "అడవుల నుంచి సాయుధ నక్సలైట్లను తుడిచిపెట్టాం. కానీ ఈ మేధో నక్సలైట్లు అనేక సంస్థల్లో తిష్టవేశారు. ఇప్పటికీ వారు దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఈ దిమాగీ నక్సల్స్ అనేక రాజకీయ పార్టీలు, ఇతర సంస్థల్లోకి చొరబడ్డారు. వారి కుట్రలను గుర్తించి, వారిని పూర్తిగా ఓడించి దేశాన్ని రక్షించుకోవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు

నెల్లూరులో మంత్రి ఆనం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండున్నరేళ్లలో గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమం, అభివృద్ధి పనులు తమ హయాంలో జరిగాయని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే, ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ కూటమి పార్టీలకు మెజార్టీ పెరిగిందని చెప్పుకొచ్చారు.మేకపాటి సొంతూరులోనూ టీడీపీ విజయం సాధించిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తావించారు. దానిని బట్టి ఎంత ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయో అర్థమవుతోందని అన్నారు. రాజకీయాల్లోకి కార్పొరేట్ శక్తులు వచ్చాయిని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడు బాధపడలేదని, ప్రజానిర్ణయాన్ని గౌరవంగా స్వీకరించామని తెలిపారు. వైసీపీ నేతలకు ప్రజాస్వామ్య వ్యవస్థపై గౌరవం లేదని మండిపడ్డారు. జగన్ హయాంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి తమపై, అధికారులపై, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి ముందు వైసీపీ నేతలు తెలుసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తమ గురించి వైసీపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మేకపాటి కుటుంబానిది ఎప్పుడూ హత్యలు, మానభంగాలు, నాటుబాంబులు, దాడుల సంస్కృతే అని వ్యంగ్యంగా మాట్లాడారు.క్రమ్ రెడ్డి 'మర్డర్ ఆఫ్ డెమోక్రసీ' అంటూ తమపై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయవాదులతో చర్చిస్తామని తెలిపారు. రాజ్యాంగాన్ని అగౌరవ పరిచినందుకు ఆయనపై కేసు పెట్టడానికి తాను సిద్ధమని సవాల్ చేశారు. విక్రమ్ రెడ్డి... సమాజానికి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయనపై చర్యలు తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని అన్నారు. జగన్ అండ్ కో చొక్కాలు మడతపెట్టడాలు ఇక అయిపోయాయని.. ప్రజల తీర్పును స్వీకరించే పరిస్థితిలో వారు లేరని ఎద్దేవా చేశారు. కాబట్టే 99 స్ట్రైక్ రేట్‌తో కూటమి పార్టీల అభ్యర్థులు విజయం సాధించారని వ్యాఖ్యానించారు.మేకపాటి కుటుంబమే బాంబుల సంస్కృతి తెచ్చిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. శింగనపల్లి పంచాయతీ దోర్నాల పోలీస్ స్టేషన్‌ను దొమ్మిచేసి, అధికారులపై దాడులు చేశారని దుయ్యబట్టారు. మాగుంట అనుచరులు, నేతలపై కత్తులతో దాడులు చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మేకపాటి కుటుంబం జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తికాకుండానే రూ.102.44కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. చీనాఁ ఫిర్యాదు చేస్తే, కేరళలో ఈడీ అధికారులు కేసు పెట్టారని.. వారి అకౌంట్లు సీజ్ చేశారని ప్రస్తావించారు. పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో మేకపాటిపై సీఐ కేసు పెట్టారని అన్నారు. వాళ్ల కుటుంబ సభ్యుల పేర్లు, ఫొటోలు మార్చి ఫేక్ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు

మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గుంటూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం దుష్ట సంప్రదాయాలకు తెరతీసిందని అంబటి విమర్శించారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బస్సులో నుంచి వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్‌ను కిందకు ఎందుకు దించారు? ఓ చిన్న ఘటనను అడ్డంపెట్టుకుని కేసు నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. ఎలాగైనా సరే అప్పిరెడ్డిని జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో లోకేశ్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర పన్నారు" అని అంబటి ఆరోపించారు.చురుగ్గా పనిచేస్తున్న వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని జైళ్లకు పంపే కుట్రలు జరుగుతున్నాయని, అయితే ఇలాంటి చర్యలకు పార్టీ నేతలు ఎవరూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సు తరలింపు వివాదంలో విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో నవంబర్ 6న పోలీసులు అప్పిరెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ స్ట్రైక్ రేటు 75 శాతం

పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆయన విశాఖలో శనివారం విలేకరులతో మాట్లాడారు. 'పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన వ్యూహాత్మక కార్యాచరణ సత్ఫలితాలు ఇచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా 30 జడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ పోటీ చేయగా మూడు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన స్థానాల్లో అత్యధికం పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా 1,049 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేయగా 53 ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన స్థానాల్లో మెజారిటీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ విజయాలు రాష్ట్రంలో బీజేపీ భవిష్యత్తు విస్తరణకు బలమైన పునాదులు వేస్తాయి. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శం' అని మాధవ్ అన్నారు.

చింపిరి గడ్డం వేసుకుని కేటీఆర్ ఊరూరా తిరుగుతున్నారు

2034 నాటికి కోటి మంది సభ్యులు కావాలి... కోటి మందిని కోటీశ్వరులను చేయాలనేదే మా లక్ష్యం. ఏమీ ఆశించకుండా ఇంటిల్లిపాది అవసరాన్ని చూసుకునేది ఆడబిడ్డనే. ఆడబిడ్డ చేతిలో పెత్తనం ఉంటేనే ఇల్లు బాగుపడుతుంది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యూనిఫామ్ కుట్టుపని మహిళలకే అప్పగించాం. ప్రతి ఏటా 15 నుంచి 20 కోట్ల రూపాయల వ్యాపారాన్ని మహిళలు చేసుకోగలుగుతున్నారు. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వాములను చేశాం. సచివాలయం సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహణ ఆడబిడ్డలకు అప్పగించాం. 34 నెలల్లో మహిళలకు 79 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను అభినందిస్తున్నా. ఈ రోజు 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తే అందులో ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు 3.5 లక్షల పెన్షన్లు మంజూరు చేశాం. నేత, గీత కార్మికులకు కొత్త పెన్షన్లు సాచ్యురేషన్ మోడ్ లో మంజూరు చేశాం. మీ ధైర్యం ఇందిరమ్మ ఇండ్లు.. మీ ధైర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు. ప్రతి రోజు 37 లక్షల మంది ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఆడబిడ్డల కోసం ఆర్టీసీకి నగదు చెల్లించి లాభాల బాటలోకి తీసుకొచ్చాం. ఏ ముఖ్యమంత్రి అయినా సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన చేశారా? మీ సంతోషమే నా సంతోషం. మీకోసమే నేను కష్టపడుతున్నా. మా ఆడబిడ్డల ఆశీర్వాదమే నాకు శక్తి. అందుకే మీ మధ్య నా పుట్టినరోజు జరుపుకోవాలని వచ్చా. మహిళలు వ్యాపారవేత్తలు కావాలి.. పారిశ్రామికవేత్తలు కావాలి. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే కోటి మంది ఆడబిడ్డలు కోటీశ్వరులను చేస్తే నా జన్మధన్యం. ఆడబిడ్డలకు సారెగా చీర పెట్టా. సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్. ఆయన మహిళలను ఉద్ధరిస్తానని మాట్లాడుతున్నారు. చింపిరి గడ్డం వేసుకుని ఊరూరా తిరుగుతున్నారు. సొంత చెల్లెలే ఆయన ఘనకార్యం గురించి చెబుతుంది. పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో.. ఏమిచ్చారో అడగండి. మీ అన్నగా మీ తమ్ముడిగా సేవలందించే అవకాశం దేవుడు ఇచ్చాడు. ఆడబిడ్డలారా.. నిలబడండి.. నిలదొక్కుకోండి. పారిశ్రామిక వేత్తలుగా మారండి. బిడ్డలను చదివించుకోండి.. చదువే మీ జీవితాలను మారుస్తుంది. ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివించండి" అని తెలిపారు.

'ఎల్‌నినో' ప్రభావంతో ప్రాజెక్టులు, చెరువులు ఇప్పటికే అడుగంటుతున్నాయి. జూలై వరకు వర్షాలుండవు. కరువు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదముంది. ప్రాజెక్టులు ఖాళీ అవుతున్నాయి. ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోవు. వరి పంట జోలికి పోయి నష్టపోవద్దు. నీరు తక్కువ అవసరమయ్యే ఆరుతడి పంటలే వేసుకోవాలి. స్ప్రింక్లర్లు, డ్రిప్పులతో నీరుపారించాలి. ప్రభుత్వం మీ మేలు కోరుతోంది. మీకు అండగా నిలవాలనుకుంటోంది.మీ మేలు కోరే సోదరుడిగా చెబుతున్నా జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేయండి సంక్రాంతి తర్వాత ప్రజా బలం కార్యక్రమంతో ప్రతీ గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తా.. కరువును మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొందాం. బావ, బామ్మర్దులు చెప్పే మాటలు వింటే మన్ను పోసి అంబలి కాచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హకీంపేట శివారులో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా ఇండ్రస్ట్రియల్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రేవంత్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వర్‌రావ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరితో కలిసి రైతు మేళాను ప్రారంభించారు. అనంతరం సీఎం ఆదర్శ రైతులు, రైతు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. అంతకుముందు ఆరుతడి పంటలు సాగు చేస్తూ తాము సాధించిన ప్రగతి, లాభాల గురించి రైతులు తమ అనుభవాలు వివరించారు.

కేసీఆర్ పాలమూరుకు చేసిందేం లేదు..

'బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారు.. ఆ తర్వాత పాలమూరుకు వివిధ అవకాశాలు దక్కినా జిల్లా అభివృద్ధిలో ముందుకెళ్లలేదు. జిల్లా వాసులు ఐదారు సార్లు ఎమ్మెల్యేలుగా గెలిచినా మంత్రులుగా సముచిత స్థానం దక్కలేదు. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆనాడు విఠల్‌రావును కాదని 2009లో ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంటుకు పంపారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్, కొడంగల్, నారాయణ్‌పేట్ ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని అంతా అనుకున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగినా పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచన చేయలేదు.

మేం ప్రజలను నమ్ముకున్నాం.. వాళ్లు నేరాలను నమ్ముకున్నారు

రాజకీయ పార్టీకి ఇంతకంటే పెద్ద రివార్డు ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మార్కాపురంలో 21కి 21, అనకాపల్లిలో 24కి 24 జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. విశాఖ మేయర్ స్థానాన్ని 2.50 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో కట్టబెట్టారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే వారు అండగా ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి" అని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల వల్లే ఈ విజయం సాధ్యమైందని చంద్రబాబు వివరించారు. "సీమ కరవుకు చెక్ పెట్టేలా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, మళ్లీ తొలిదశను ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చింది మేమే. పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్లాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర ఆకాంక్షలకు రెక్కలు తొడిగాం. ప్రజల కోరిక మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశాం" అని ఆయన గుర్తుచేశారు. ప్రతిపక్ష వైసీపీపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "మేం ప్రజల్ని, వారి నమ్మకాన్ని విశ్వసిస్తే, గొడ్డలి పార్టీ నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. ఎన్నికల్లో హింసను ప్రేరేపించింది. తీవ్రవాదుల తరహాలో హిట్ అండ్ రన్ రాజకీయాలు చేసింది. కానీ, హింసా రాజకీయాలను ప్రజలు ఎన్నడూ ఆమోదించరు. ఇదేమీ రాతియుగం కాదు.. రౌడీయిజం, డ్రామాలతో ప్రజా తీర్పును మార్చలేరని గొడ్డలి పార్టీ గుర్తించుకోవాలి" అని హెచ్చరించారు.స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ అన్ని విధాలా ప్రయత్నించిందని చంద్రబాబు ఆరోపించారు. "బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి అంశాలపై పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూశారు. కానీ, సుప్రీంకోర్టు వారి ప్రయత్నాలకు చెక్ పెట్టింది. 'వైసీపీ ట్రాప్‌లో పడబోం' అని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించే దుస్థితికి ఆ పార్టీ దిగజారింది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు తుపాన్లు వస్తే ప్రజలను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం నిమగ్నమైందని, కానీ ప్రతిపక్షం కనీసం స్పందించలేదని, వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చంద్రబాబు విమర్శించారు. తాము ఎన్నికల కన్నా ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యం ఇచ్చామని, దీనిని ప్రజలు అర్థం చేసుకుని తమకు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అవినీతిని నిర్మూలించాలంటే నగదు లావాదేవీలను తగ్గించి డిజిటల్ కరెన్సీని ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు.రూ.1,000, రూ.2,000 నోట్లతో పాటు రూ.500 నోట్లను కూడా రద్దు చేయాలని సూచించారు. దేశంలో రూ.100, రూ.200 నోట్లు మాత్రమే ఉండాలని పేర్కొన్నారు. నోట్ల రద్దు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తాను డిమాండ్ చేస్తూనే ఉంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. డిజిటల్ కరెన్సీ ఆలోచన తనదేనని, దీని ద్వారా అవినీతికి చెక్ పెట్టవచ్చని అన్నారు.

పేదరిక నిర్మూలనకు టెక్నాలజీ కీలకం

టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటే సంపద సృష్టి సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. టెక్నాలజీ పర్ఫెక్ట్‌గా ఉంటే అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. పేదరిక నిర్మూలనకు సాంకేతిక పరిజ్ఞానం కీలకమని, ఆర్థిక వనరులను ప్రజలకు మెరుగైన అవకాశాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఇక, యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్-2026లో ఆంధ్రప్రదేశ్ రెండో ర్యాంకు సాధించింది. న్యూ ఎకనామిక్ స్టడీస్, ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఈ సూచీలో 0.66 స్కోరుతో ఏపీ రెండో స్థానంలో నిలవగా, 0.68 స్కోరుతో గోవా మొదటి స్థానాన్ని దక్కించుకుంది. కేరళ 0.60, సిక్కిం 0.63 స్కోర్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. తమిళనాడు, తెలంగాణ 0.57 స్కోరు సాధించాయి. రాష్ట్రాల సామాజిక, ఆర్థిక సమానత్వం, ప్రజలకు అందుతున్న అవకాశాల ఆధారంగా ఈ అధ్యయనం నిర్వహించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, గృహవసతి, స్వచ్ఛ ఇంధనం, పోషకాహారం వంటి అంశాలను పరిశీలించారు. అలాగే డిజిటల్ సదుపాయాలు, విద్య, పాఠశాలలు, ఉపాధ్యాయులు, వృత్తి విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు.

సామాజిక, ఆర్థిక భద్రతలో ఏపీ ముందంజ

బ్యాంకింగ్, ఉపాధి, బీమా, పింఛన్లు, సామాజిక భద్రతతో పాటు న్యాయ సదుపాయాలు, న్యాయ సహాయం, సకాలంలో న్యాయం అందుబాటులో ఉండటం వంటి అంశాలను కూడా అధ్యయనంలో భాగంగా తీసుకున్నారని తెలిపారు చంద్రబాబు... సామాజిక, ఆర్థిక భద్రత విభాగంలో ఆంధ్రప్రదేశ్ 0.69 స్కోరు సాధించగా, గోవా స్కోరు 0.50గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదు ప్రధాన అంశాల్లోనూ తొలి మూడో వంతు రాష్ట్రాల్లో ఏపీ స్థానం సంపాదించిందన్నారు. తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ 13వ స్థానంలో ఉన్నప్పటికీ, సమానత్వ సూచీలో ముందంజలో ఉండటం విశేషమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వనరులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ విధానమని వివరించారు. ఉచిత ఇసుక వంటి విధానాల ద్వారా రాష్ట్ర వనరుల ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక, అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టించడం మాత్రమే కాదని, ఆ సంపదను ప్రజలకు అవకాశాలుగా మార్చడమే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. టెక్నాలజీ, ఆర్థిక వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

నగరమైనా, పట్టణమైనా, పల్లెలైనా ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి జై కొడుతున్న

రాప్తాడులో టీడీపీ విజయదుందుభి

- 6జడ్పీటీసీలు క్లీన్ స్వీప్, 64ఎంపీటీసీలు కైవసం
- రాప్తాడు కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం
- విజేతలను ప్రత్యేకంగా అభినందించిన పరిటాల సునీత, శ్రీరామ్
- మరింత బాధ్యతగా పని చేయాలి నూతన ప్రజాప్రతినిధులకు నిర్దేశం




అనంతపురం, నవంబర్ 09, దరువు న్యూస్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తూ క్లీన్ స్వీప్‌ను నమోదు చేసింది. నియోజకవర్గంలోని మొత్తం 06 జడ్పీటీసీ స్థానాలనూ కైవసం చేసుకోవడమే కాకుండా, మొత్తం 81 ఎంపీటీసీ స్థానాలలో ఏకంగా 64 స్థానాల్లో ఘన విజయం సాధించి టీడీపీ తిరుగులేని ఆధిక్యతను చాటిచెప్పింది. ఇందులో ఆత్మకూరు-02, అనంత రూరల్-11, రాప్తాడు-02, కనగానపల్లి-01, చెన్నేకొత్తపల్లి-01 ఎంపీటీసీ స్థానాలు మినహా మిగిలిన అన్ని చోట్లా ఘన విజయం సాధించింది. కూటమి సాధించిన ఈ అఖండ విజయంపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయం సాధించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు పెద్ద ఎత్తున అనంతపురం, వెంకటాపురంలోని పరిటాల నివాసాలకు తరలివచ్చి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులందరికీ శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తూ.. ఈ విజయం నియోజకవర్గ ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ బాధ్యతాయుతంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

మేయర్ రమేష్‌ను కలిసిన జమైతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు



అనంతపురం, నవంబర్ 9 దరువు న్యూస్ న్యూస్ : అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మేయర్ చిట్లూరు రమేష్ గౌడ్‌ను జమైతే ఇస్లామీ హింద్ సభ్యులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురాన్ని సుందర నగరంగా, ప్రశాంత నగరంగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. మేయర్‌ను కలిసిన వారిలో.. ెఎ్రమైతే ఇస్లామీ హింద్ స్టూడెంట్ వింగ్, యూత్ వింగ్, సిఐఓ ప్రతినిధులు, ఖిద్మాత్ సొసైటీ ప్రతినిధులు ఉన్నారు. అనంతరం మేయర్ రమేష్ గౌడ్‌ను సన్మానించి, పవిత్ర గ్రంధం ఖురాన్ బహుకరించారు. తదనంతరం ఖిద్మాత్ వడ్డీరహిత బ్యాంక్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, జమాతే ఇస్లామిక్ హింద్ రాష్ట్ర విస్తరణ కార్యదర్శి యాసిర్ అహ్మద్, జమాతే ఇస్లామిక్ హింద్ నగర ప్రధాన కార్యదర్శి హాజీ పీరా, ఐజైఎం రాష్ట్ర కార్యదర్శి హబీబ్, ఎసఐఓ నగర కార్యదర్శి నిజాం, సిఐఓ నగర ఇన్‌చార్జ్ జీలానీ, ఖిద్మత్ సొసైటీ డైరెక్టర్ జమీర్ అహ్మద్, సభ్యులు సిరాజ్ అహ్మద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.


నాలుగేళ్లుగా 41 రోజులు అయ్యప్పల సేవలో ప్రతి యేటా అన్నదానం ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి



దరువు న్యూస్ 09 సోమందేపల్లి : అకుంఠిత దీక్షతో 41 రోజులు అయ్యప్ప స్వామి మాలధారణ చేసి, నిత్యం అయ్యప్ప నామస్మరణ చేస్తూ స్వామి సన్నిధిలో ఉంటున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు బిజెపి యువ నాయకులు ఎస్ఆర్ పార్థసారథి రెడ్డి, గత నాలుగేళ్లుగా కార్తీక మాసంలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు సోమందేపల్లి లోని శివానగర్ లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో గత నాలుగేళ్లుగా 41 రోజులు అన్నదానం నిర్వహిస్తున్నారు పార్థసాదిరెడ్డి, ఇందులో భాగంగా సోమవారం 5వ సంవత్సరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు పార్థసారథి రెడ్డి, తహసిల్దార్ మారుతి నూతనంగా ఎన్నికైన సోమందేపల్లి మండల జడ్పిటిసి జయంతి సిద్ధ లింగప్ప, ఎంపీటీసీలు కన్వీనర్ నడింపల్లి వెంకటేష్ బిజెపి కన్వీనర్ మంజు మరియు కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం తాసిల్దార్ మారుతికి, జడ్పిటిసి సిద్ధిలింగప్ప, కన్వీనర్ వెంకటేష్, ఎంపిటిసి లకు కూటమినేతలకు సన్మానం చేశారు అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు, అనంతరం అయ్యప్ప స్వాములకు జడ్పిటిసి కన్వీనర్ ఎంపీటీసీలు బిజెపి కన్వీనర్, నాయకులు అందరితో కలిసి ఎస్ ఆర్ పార్థసారథి రెడ్డి, ఎస్ ఆర్ యశ్వంత్ రెడ్డి సాస్వాములకు అన్నదానం చేశారు, ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ ఎంపీటీసీ సాయి లీలా లవ్లీ సతీష్, రెండో వార్డ్ ఎంపిటిసి రమ్యశ్రీ నాగేంద్ర, మూడో వార్డ్ ఎంపీటీసీ సోమశేఖర్, నాలుగవ వార్డ్ ఎంపీటీసీ అమర్నాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, గోపాల్ యాదవ్, జనసేన నాగరాజు,వడ్డే శ్రీనివాసులు,బిజెపి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి మాజీ కన్వీనర్ సోము, మద్దిలేటి, ఆనంద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

అధికారంలో ఉన్న కూటమికి వైసీపీ గట్టి పోటీ..

ఆరు ఎంపీటీసీ స్థానాలు కైవసం



శింగనమల: నవంబర్ 9. దరువు న్యూస్ : అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి శింగనమల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చింది. ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ తన సత్తా చాటుతూ మండల పరిధిలో ఆరు ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంది. అధికారంలో ఉన్న కూటమి పార్టీకి గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, జడ్పీటీసీ స్థానాన్ని కూడా చేజిక్కించుకోలేకపోవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నప్పటికీ కూటమి పార్టీకి ఆశించిన స్థాయిలో ప్రజా మద్దతు లభించకపోవడానికి కారణాలేమిటనే చర్చ మండలవ్యాప్తంగా సాగుతోంది. ప్రజల సమస్యల పరిష్కారం, కార్యకర్తలకు తగిన గుర్తింపు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో అసంతృప్తి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు, నాయకులకు మధ్య మధ్యవర్తుల వ్యవస్థ పెరిగిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయా? లేక మధ్యవర్తుల ప్రమేయం పెరుగుతోందా? అనే అంశాలపై కూటమి నాయకత్వం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నాయకులు ప్రజలతో మమేకమై శింగనమల నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మధ్యవర్తులపై ఆధారపడుతూ రాజకీయాలు కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కూటమి పార్టీకి ఒక హెచ్చరికగా భావించాలని, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందేందుకు ఇప్పటి నుంచే పాలనలో మార్పులు తీసుకురావాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

భగవద్గీతను చదవండి జీవిత సత్యాన్ని పొందండి



అనంతపురం, నవంబర్ 9 దరువు న్యూస్ : వీలున్న ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలంటూ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఎస్.నిర్మల మురళి గారు రెండవసారి భగవద్గీతను చదివి పూర్తి చేశానన్నారు. చదివిన పుణ్యం ట్రస్ట్ సభ్యులందరికీ చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగను పురస్కరించుకొని కోవూరు నగర్‌లో ఉన్న ఏయిమ్ ఫర్ సేవ శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానంతోపాటు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ఇంటి తరఫున ఈ కార్యక్రమాన్ని సంతోషంగా చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. భగవద్గీతలో మానవ జీవిత సత్యాలను వివరించారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునే విధంగా భగవద్గీతను మలిచారన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వీలున్న ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవాలని కోరారు. భగవద్గీతను చదవటం ద్వారా ఎంతో మంది జీవితాల్లో మార్పులు వచ్చిన సంఘటనలు అనేకం చూసామన్నారు. విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదువుకొని అందులో ఉన్న అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. దీపావళి పండుగను అందరూ సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి సత్యాత్మనంద, మేనేజర్స్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

లీసర్వేపై జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



దరువు న్యూస్ 09: అనంతపురం, జిల్లాలో రీ సర్వేకు సంబంధించి కొనసాగుతున్న సమస్యలు మీద జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఏడీ సర్వే, ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీ అధికారులు, సంబంధిత సెక్షన్ అధికారులతో రీ సర్వే పురోగతి, భూ రికార్డుల్లో ఉన్న లోపాలు, పరిష్కరించాల్సిన పెండింగ్ సమస్యలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రీ సర్వేకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డుల ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తూ, రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు..

జడ్పీ చైర్‌పర్సన్‌గా మమతశ్రీ కి మద్దతు ఇవ్వండి



గుడిపాల,నవంబర్ 9 (దరువు న్యూస్):గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా విజయం సాధించిన మమత శ్రీ ఈశ్వర్ నాయుడు సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ చలిచీమల సుబ్రహ్మణ్యం నాయుడును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. మమతశ్రీ జెడ్పీటీసీగా విజయం సాధించినందుకు సుబ్రహ్మణ్యం నాయుడు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ పదవికి మమత శ్రీకి మద్దతు తెలిపి, ఆమె ఎన్నికకు సహకరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్, సురేంద్రబాబు, ముత్తు ప్రసాద్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇక పంచాయతీ సమరం!

ఎన్నికల రోజే ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

చిత్తూరు,నవంబర్ 9 (దరువు న్యూస్):మున్సిపల్, పరిషత్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం తాజాగా గ్రామ పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల్లో కీలకంగా భావించే సర్పంచుల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారు. చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 27 మండలాల్లో మొత్తం 617 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత నవంబర్ 26న, రెండో విడత నవంబర్ 29న, మూడో విడత డిసెంబర్ 2న పోలింగ్ జరగనుంది. ప్రతి విడతలో పోలింగ్ ముగిసిన రోజే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

మొదటి విడత – నవంబర్ 26 : మొదటి విడతలో బైరెడ్డిపల్లి (21), గంగవరం (16), గుడుపల్లె (18), కుప్పం (29), పలమనేరు (10), పెద్దపంజాణి (25), రామకుప్పం (22), శాంతిపురం (23), వి.కోట (18) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతకు నవంబర్ 13న రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. నవంబర్ 15న రిటర్నింగ్ అధికారులు నోటీసులు జారీ చేస్తారు. 17న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. 18న పరిశీలన, 19న అప్పీలు, 20న అప్పీళ్ల పరిష్కారం, 21న నామినేషన్ల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. నవంబర్ 26న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయి. అవసరమైతే 27న రీపోలింగ్ నిర్వహిస్తారు.

రెండో విడత – నవంబర్ 29 : రెండో విడతలో బంగారుపాలెం (41), చిత్తూరు (17), గుడిపాల (27), ఐరాల (28), పులిచెర్ల (23), పూతలపట్టు (25), రొంపిచెర్ల (11), తవణంపల్లె (32), యాదమరి (26) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతకు నవంబర్ 16న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. 18న ఆర్వో నోటీసులు జారీ చేస్తారు. 20న నామినేషన్ల స్వీకరణకు తుది గడువు, 21న పరిశీలన, 22న అప్పీలు, 23న అప్పీళ్ల పరిష్కారం, 24న నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటాయి. నవంబర్ 29న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన జరగనున్నాయి. అవసరమైతే 30న రీపోలింగ్ నిర్వహిస్తారు.

మూడో విడత – డిసెంబర్ 2 : మూడో విడతలో జి.డి.నెల్లూరు (32), కార్వేటినగరం (22), నగరి (21), నింద్ర (21), పాలసముద్రం (13), పెనుమూరు (23), శ్రీరంగరాజపురం (23), వేదురుకుప్పం (25), విజయపురం (25) మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతకు నవంబర్ 19న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. 21న ఆర్వో నోటీసులు జారీ చేస్తారు. 23న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, 24న పరిశీలన, 25న అప్పీలు, 26న అప్పీళ్ల పరిష్కారం, 27న నామినేషన్ల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. డిసెంబర్ 2న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటాయి. అవసరమైతే డిసెంబర్ 3న రీపోలింగ్ నిర్వహిస్తారు.మూడు విడతల ఎన్నికల నిర్వహణకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, పోలింగ్ సామగ్రి సమీకరణ తదితర ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.





సర్పంచుల ఎన్నికల నిర్వహణపై ఆర్వోలకు శిక్షణ

చిత్తూరు,నవంబర్ 9 (దరువు న్యూస్):జిల్లాలో గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ మండలాలకు చెందిన రిటర్నింగ్ అధికారులకు సోమవారం చిత్తూరులోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ మాట్లాడుతూ, సర్పంచుల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పత్రాల పరిశీలన, అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ల ఆమోదం, తిరస్కరణ వంటి అంశాలపై స్పష్టతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డీపీఓ సుధాకర్, డీఎల్‌డీఓలు చిత్తూరు రవి, కుప్పం

రాజకీయాల కోసం ఇంత దిగజారుడు తనమా..!

- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించండి
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలకు అండగా ఉంటాం..
- నగర అభివృద్ధి మా ధ్యేయం
- బాధితులను పరామర్శించిన మేయర్ రమేష్ గౌడ్
- మీకు అంత కోపం ఉంటే నాపై దాడి చేయండి..
- అనంతపురం నగర మేయర్ రమేష్ గౌడ్





అనంతపురం, నవంబర్ 09, దరువు న్యూస్ :

కూటమి ప్రభుత్వం రాజకీయాల కోసం ఇంత దిగజారుడు తనం అవసరమా అంటూ అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ రమేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన కార్యకర్తలను, ఏజెంట్లుగా నిలబడిన వారిపై దాడులు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు డివిజన్ల కార్యకర్తలు, ఏజెంట్లను మేయర్ రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడాలో అని ఆలోచించాలి గాని ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. నిరంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీకి మద్దతుగా నిలబడ్డ ఏజెంట్ల పై ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు చూస్తుంటే ప్రజా స్వామ్యాన్ని ఎలా కాపాడుకోవాలో అనే ఆలోచన కలుగుతుం దన్నారు. ఇంత దుర్మార్గంగా ఇళ్లలోకి చొరబడి మహిళలు అని చూడకుండా బూతులు తిడుతూ మిగతా వారిపై దాడి చేసి తలలు పగలగొట్టడం సరికాదు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిపై కూడా అక్కడికి వెళ్లి దాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ దాడులు అన్నింటిని చూస్తుంటే.. మనం అనంతపురంలో ఉన్నామా.. లేక తాలిబన్ దేశంలో ఉన్నామా అని అనిపిస్తుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశాంతమైన వాతావరణం కోరుకుంటుంటే.. కూటమి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని నాశనం చేసేందుకే ఇలా చేస్తుందన్నారు. అనంతపురం ప్రశాంతత వాతావరణం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందన్నారు. వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై ఎన్ని దాడులు చేసినా.. తలలు పగలగొట్టినా.. అవమానాలను భరిస్తూ అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచుకుంటామన్నారు. నిన్నటి రోజున నగరంలోని 56వ డివిజన్లో వైసీపీ ఏజెంట్ల ఇళ్లలోకి దూరి దాడి చేసి గాయపరిచారన్నారు. అలాగే కార్పొరేటర్ అభ్యర్థుల పైన కూడా దాడి చేసి నడవలేని పరిస్థితికి తీసుకువచ్చారని, కార్పొరేటర్ అభ్యర్థులపైనే ఇలాంటి దాడులు జరుగుతుంటే సామాన్య ప్రజలకి ఎలా భద్రత ఉంటుందో మనం ఆలోచించాలన్నారు. మీకు అంత కోపం ఉంటే మేయర్ అయిన తనపై దాడి చేయాలని.. పార్టీకి మద్దతుగా నిలబడిన ఏజెంట్ల పై దాడి చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి పనులు చేసి అభివృద్ధిని తెలపాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుంటే.. కూటమి ప్రభుత్వం మాత్రం వ్యతిరేకంగా దాడులకు దిగడం, కార్యకర్తలు గాయపరచడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల యొక్క మద్దతు చూరగొనలే కానీ గెలిచిన అభ్యర్థుల పైన, ఓడిన అభ్యర్థుల పైన ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలబడదామని తెలియజేశారు. అనంతపురాన్ని ప్రశాంతంగా ఉంచుకుందాం అని కోరుకుంటూ మనమే ఇలా దాడులు చేసి మరో తాలిబన్ దేశంలా చేద్దామా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ప్రజల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ కార్పొరేటర్ అభ్యర్థులు మీ దగ్గర ఒకరిద్దరు ఉండొచ్చు కానీ.. మా దగ్గర వందల మంది వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.. అయినా ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు చూస్తున్నారని తెలియజేశారు. దీన్ని అలుసుగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలనుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ బలరాం, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్ నాథ్ రెడ్డి, బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల రాధాకృష్ణ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, మాజీ కార్పొరేటర్లు చంద్ర మోహనరెడ్డి చింతకుంట అమర్‌నాథ్, వైసీపీ నాయకులు దామోదర్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్తీక తొలి సోమవారం ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు

పామిడి, నవంబర్ 09, దరువు న్యూస్ :



పవిత్ర కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పామిడి భోగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి విశేష అలంకరణ నిర్వహించారు. పుష్పాలతో, పట్టు వస్త్రాలతో, ఆభరణాలతో స్వామి వారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. కార్తీక సోమవారాల్లో శివాలయ దర్శనం, దీపారాధన, రుద్రాభిషేకం వంటి పూజలకు విశేష మహత్వం ఉంటుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి కటాక్షం కోసం దీపాలు వెలిగించి, ప్రదక్షిణలు చేసి, ప్రార్థనలు చేశారు. కార్తీక మాసంలో దీపారాధనకు, ఉపవాసాలకు, ఆధ్యాత్మిక చింతనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. తొలి సోమవారం ప్రత్యేక అలంకరణ దర్శనం కోసం పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చారు. ఆలయ అధికారులు, పూజారులు భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పించారు. మిగతా కార్తీక సోమవారాల్లో కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించనున్నారు.

భగవద్గీతను చదవండి జీవిత సత్యాన్ని పొందండి



అనంతపురం, నవంబర్ 09, దరువు న్యూస్ :

వీలున్న ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలంటూ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఎస్.నిర్మల మురళి గారు రెండవసారి భగవద్గీతను చదివి పూర్తి చేశానన్నారు. చదివిన పుణ్యం ట్రస్ట్ సభ్యులందరికీ చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగను పురస్కరించుకొని కోవూరు నగర్‌లో ఉన్న ఏయిమ్ ఫర్ సేవ శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానంతోపాటు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ఇంటి తరఫున ఈ కార్యక్రమాన్ని సంతోషంగా చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. భగవద్గీతలో మానవ జీవిత సత్యాలను వివరించారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునే విధంగా భగవద్గీతను మలిచారన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వీలున్న ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవాలని కోరారు. భగవద్గీతను చదవటం ద్వారా ఎంతో మంది జీవితాల్లో మార్పులు వచ్చిన సంఘటనలు అనేకం చూసామన్నారు. విద్యార్థి దశ నుంచే భగవద్గీతను చదువుకొని అందులో ఉన్న అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. దీపావళి పండుగను అందరూ సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి సత్యాత్మనంద, మేనేజర్స్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఆగిన దుర్గమ్మ పూజలు

- అర్చకులు, గ్రామసుల మధ్య వివాదం
- తండాలో 144 సెక్షన్

బెలుగుప్ప, అక్టోబర్ 09, దరువు న్యూస్ :

మండలంలోని బెలుగుప్ప తాండలో గిరిజనుల ఆరాధ్య దేవతగా కొలిచే దుర్గమ్మ పూజలు ఈయదాది వివాదాస్పదంగా మారాయి. గ్రామానికి చెందిన బళ్లారి దుర్గమ్మ దేవతను రెండు రోజులపాటు పూజలు ఘనంగా నిర్వహిస్తారు. కొన్ని సంవత్సరాల నుండి పూజలు చేస్తున్న అర్చకులు తమకే కావాలని తట్టుపట్టారు. ఈ విషయమై గిరిజన గ్రామస్తులు తాము ఆలయాన్ని నూతనంగా నిర్వహించి అభివృద్ధి చేశామని మీకు సంబంధం లేదని అడ్డు చెప్పడంతో వివాదం నెలకొంది. ఈ విషయమై ఒకరికొకరు దాడులు నిర్వహించుకున్నారు. అర్చకులు ఆలయానికి తాళం వేసి వెళ్లారు. గ్రామంలో శాంతిభద్రత సమస్యలు నెలకొనడంతో ఎస్ఐ శివ ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశారు. ఉరవకొండ రూరల్ సీఐ ఈరన్న గ్రామంలో స్పెషల్ పార్టీ పోలీసులతో పర్యటించి 144 సెక్షన్ విధించి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

ఒక్క ఎమ్మెల్యే గెలిచినా రాజకీయ సన్యాసం

- ఎంపీటీసీ, జెట్పీటీసీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం సమాధి
- కౌంటింగ్ ఏజెంట్లపై దాడులు జరిగినా అధికారులు పట్టించుకోరా?
- కూటమి రెండున్నరేళ్ల పాలనపై నమ్మకం లేకే దాడులు, దౌర్జన్యాలు
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- అధికార యంత్రాంగం గులాంగిరీ : మాజీ మంత్రి శైలజానాథ్



అనంతపురం, నవంబర్ 09, దరువు న్యూస్ :

స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలో నామినేషన్ల పర్వం నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు వ్యవహరించారని.. అన్యాయాలు, దౌర్జన్యాలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం కళ్లుండీ చూడలేని కబోదుల్లా మారిపోయారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు ముగిసిందని, వారి పాలనపై నమ్మకం లేకపోవడం వల్లే బరితెగించారని అన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి శైలజనాథ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ఎంపీటీసీ, జెట్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగం కలిసికట్టుగా ప్రజాస్వామ్యాన్ని సమాధి చేశారని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్‌లో అడుగడుగునా దౌర్జన్యాలు చేశారన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థలన్నీ చేతగానివాళ్లలా చూస్తుండిపోయారని విమర్శించారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో తరహాలో ఎమ్మెల్యేలు, కీలక నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని గూండాలాట్ల వ్యవహరించారని అన్నారు. నామినేషన్లు ప్రారంభం అవగానే గుంతకల్లు, తాడిపత్రి నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులను బెదిరించి పోటీలోనే లేకుండా చేశారన్నారు. పోలింగ్ రోజు ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి రాకుండా అడ్డుకున్నారన్నారు. ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులు, అనుచరులు రాజ్యాంగేతర శక్తులుగా మారి బూత్ క్యాప్చరింగ్, రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. చివరకు బూత్‌లలో ఏజెంట్లు లేకుండా చేశారని తెలిపారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు అడ్డుకోవడంలో విఫలం అయ్యారని చెప్పారు. కళ్యాణదుర్గంలో అయితే డీఎస్పీ, సీఐలు అధికార పార్టీ నేతలకు బంట్రోతుల కంటే అధ్వానంగా పనిచేశారని విమర్శించారు. చివరకు కౌంటింగ్ రోజు కూడా వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు 30 నుంచి 100 ఓట్ల తేడాతో గెలిచినా డిక్లరేషన్ ఇవ్వకుండా అడ్డుకున్నారని దుయ్యబట్టారు. టీడీపీ అభ్యర్థి గెలిస్తే వెంటనే డిక్లరేషన్ ఇచ్చి.. వైసీపీ గెలిస్తే ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ప్రశ్నించారు. చివరకు రీకౌంటింగ్ పేరుతో వైసీపీ గెలిచిన స్థానాల్లోనూ ఫలితాలను తారుమారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ కంటే అధ్వానంగా పరిస్థితులు మార్చివేశారని, కళ్యాణదుర్గంలో కౌంటింగ్ కేంద్రాలకు ఎమ్మెల్యే బంధువులు, టీడీపీ నేతలు వెళ్తుంటే అధికారులు ఎందుకు అడ్డుచెప్పలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, మేనల్లుడు, బంధువర్గమే కాకుండా బౌన్సర్లను పెట్టుకుని బెదిరించడం ఏంటని అన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్, డీఎస్పీ, సీఐల ముందే దాడులు చేసినా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని అన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందన్నారు. ఏజెంట్లను బయటకు లాగి దాడులు చేశారని, కౌంటింగ్ కేంద్రాల వద్దే ప్రత్యేక గదుల్లోకి దాడులకు పాల్పడ్డారన్నారు. కుందుర్పి, శెట్టూరు, కంబదూరు మండలాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో పోలీసులే ఏజెంట్లను బంధించడం ఏంటని ప్రశ్నించారు. రాప్తాడు, యల్లనూరు, పుట్లూరు, శింగనమల, తాడిపత్రి మండలాల ఎన్నికలకు సంబంధించి సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు అధికారులు నివేదికలు ఇవ్వాల్సి ఉన్నా వాటిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. కళ్యాణదుర్గంలో జరిగిన ఘటనలపై విచారణ చేయాలన్నారు. దేశంలోనే నా అంత సీనియర్ నాయకుడు లేడని చెప్పుకునే చంద్రబాబుకు ప్రజల మీద నమ్మకం లేదన్నారు. అందుకే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే తరహాలో చేసి ఉంటే ఈ రోజు ఎంపీలు, ఎమ్మెల్యేలు అయ్యేవారా? అని ప్రశ్నించారు. నిజంగా మీకు ప్రజల మద్దతు ఉందని భావిస్తే అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి పోటీలో పెట్టాలని, ఒక్కరు గెలిచినా తాను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. తాము ఏదైనా మాట్లాడితే గతంలో జరగలేదా? అని అంటున్నారని.. ఇప్పటిలాగా గతంలో జరిగి ఉంటే ఒక్కరు కూడా ఎమ్మెల్యేలుగా గెలిచేవారు కాదని స్పష్టం చేశారు. శెట్టూరు, కంబదూరు, కుందుర్పిలో రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అలజడులు రేపిన ఎమ్మెల్యేలు మళ్లీ ఏ మొహం పెట్టుకుని ఆ ప్రాంతాలకు వెళ్తారని ప్రశ్నించారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అధికార యంత్రాంగం అధికార పార్టీకి గులాంగిరీ చేసిందన్నారు. కర్కశంగా వ్యవహరించిన అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. యల్లనూరు, పుట్లూరులో జరిగినవి ఎన్నికలా? అని ప్రశ్నించారు. గెలిచామన్న సంతోషం కూడా కూటమి నేతలకు లేదని చురకలంటించారు. శింగనమల నియోజకవర్గాన్ని తోడేళ్లకు అప్పగించారని మండిపడ్డారు. సోదనపల్లిలో బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. పోలింగ్ స్టేషన్లలో వైసీపీ ఏజెంట్లను కొడుతుంటే పోలీసులు కాపలాదారులుగా ఉన్నారని, మీకు సిగ్గుందా? అని ధ్వజమెత్తారు. నామినేషన్లు ముగిశాక విత్‌డ్రా చేయించడం కోసం ఏకంగా అధికారులే పంచాయతీలు చేయడం ఏంటన్నారు. శింగనమల నియోజకవర్గంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే 4 నుంచి 5 జెట్పీటీసీ స్థానాలు గెలిచేవాళ్లమని, దమ్ముంటే మళ్లీ ఎన్నికలు జరపాలన్నారు.

పాఠశాల స్థాయి పరిశీలకులుగా ఉపాధ్యాయులను నియమిస్తూ..

జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి : ఎస్టీయూ

అనంతపురం, నవంబర్ 09, దరువు న్యూస్ :



మిషన్ మార్చ్ 2027లో భాగంగా పదవ తరగతి ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, జవాబు పత్రాల మూల్యాంకనం, లీప్ యాప్లో మార్కుల నమోదు పర్యవేక్షణ కోసం స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయులను ఒక మండలం పాఠశాల నుంచి మరొక మండలం పాఠశాలకు పాఠశాల స్థాయి పరిశీలకులుగా నియమించడం జరిగింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉత్తర్వుల అమలు పాఠశాలల సాధారణ విద్యా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించడంతో పాటు విద్యార్థుల ప్రయోజనాలకు కూడా విఘాతం కలిగించే అవకాశం ఉన్నందున, ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఏడీ మునీర్ ఖాన్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు అందుబాటులో లేని కారణంగా విద్యార్థులు పూర్తి సన్నద్ధంగా లేని పరిస్థితిలో ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు పంపడం వలన విద్యా ప్రమాణాలు మరింత దెబ్బతినే అవకాశం వుంది. ఉపాధ్యాయులచే అవసరమైన సూచనలు, సందేహ నివృత్తి, పునశ్చరణ తరగతులువిద్యార్థులకు అందాల్సిన విద్యా సహకారం నిలిచిపోతుంది. పరీక్షల పర్యవేక్షణ అనంతరం తిరిగి మధ్యాహ్నం తమ పాఠశాలకు హాజరుకావడం ఆచరణలో సాధ్యపడని విషయం, ప్రయాణ దూరం, సమయం, రవాణా సౌకర్యాల సమస్యల కారణంగా ఈ విధానం ఉపాధ్యాయులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించే విషయం.ఒకవైపు పాఠశాల విధులను నిర్వహిస్తూ మరోవైపు ఎస్ఏ-1 జవాబు పత్రాల మూల్యాంకనాన్ని కేవలం 3 రోజుల్లోనే పూర్తి చేయాలని, మూల్యాంకనం పాఠశాల ప్రాంగణంలోనే నిర్వహించాలనడం నాన్యాతాపరమైన ఇబ్బంది కరంగా మారుతుంది. కనుక జవాబు పత్రాల మూల్యాంకనానికి వారం రోజుల సమయం ఇవ్వాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదల, పదవ తరగతి ఫలితాల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా ఉన్నప్పుడు ఇటువంటి నిర్ణయాలు ఆ లక్ష్యాలకు విరుద్ధంగా మారే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులపై అదనపు పనిభారం మోపడం కంటే విద్యార్థుల ప్రయోజనాలు, బోధనా కార్యక్రమాల నిరంతర కొనసాగింపునకు ప్రాధాన్యతనిస్తూ మా విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా పక్షాన కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మురళి కృష్ణ, జిల్లా నాయకులు మల్లిఖార్జున, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.